543) వేళావళి/గౌరీ మనోహరి

ప॥ నిజమరివి నీవని నేనుండుదును । గజరులు చెలి యదే కదిసీ నిన్నును ॥

చ॥ పగటుల నడుపుల బకపక నగుచును । మగువ నీ యెదుటను మలసీని ।
తగులు గలుగుబోలు తరుణుల నొల్లనని । పొగరుల నాతో బొంకుదువు ॥

చ॥ పుక్కిటి విడెముతో బొరి కన్నులార్చుచు । చక్కని మగువ నిన్ను జరసీని ।
వొక్కటి నీతో గాబోలు వొగినీ వాడనేయంటా । చక్కగ నెడలేని బాసలుసేతువు ॥

చ॥ నిలువు జెమటగార నీతో సరసమాడీని । కలికి నీకు నసలు గాబోలును ।
యెలమి శ్రీవేంకటేశ యిట్టె నన్నుగూడుతివి । యిలగొంతవడి భ్రమయించనేల నీవు ॥